18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 6 మార్చి 2025 పేజీలు : 10

# విద్యార్థిని పరామర్శించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్....

### ఘటనపై విచారణ జరిపించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన స్పీకర్



వికారాబాద్,మేజర్‌న్యూస్(మార్చి 05):వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తగడి సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ఆత్మహత్య ప్రయత్నం చేసి గాయపడిన విద్యార్థిని తబితను రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం పరామర్శించారు.సంఘటన పూర్వ వివరాలను తెలుసుకున్న స్పీకర్ ప్రసాద్ కుమార్ విద్యార్థినికి ధైర్యం తెలపడంతో పాటు, విచారణ చేయించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.సంఘటన జరిగిన రోజు వెంటనే స్థానిక నాయకులను కొత్తగడి సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వద్దకు పంపి గాయపడిన విద్యార్థిని తబిత కు అవసరమైన వైద్య సహాయం అందించాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేయడంతో పాటుగా విద్యార్థిని తబిత తో స్వయంగా ఫోన్లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,తదితరులున్నారు.

# సమీకృత భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్





బొంరాస్‌పేట్, మార్చి 5 (మేజర్‌న్యూస్): దుద్యాల మండల కేంద్రం శివారులో సమీకృత మండల కార్యాలయాల భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవన నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా చూడాలని సూచించారు. అన్నీ మౌలిక సదుపాయాలను కల్పిస్తూ భవన నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. అనంతరం రైతు వేదికలో స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ మహిళలకు మూడు నెలల పాటు ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణను పరిశీలించి శిక్షణ పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుట్టు శిక్షణ పూర్తయిన తర్వాత బ్యాంకు రుణాలు ఇప్పించాలని మహిళలు కలెక్టర్‌తో కోరగా బ్యాంకు రుణాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం దుద్యాల నుంచి నాచారం వరకు పంచాయతీరాజ్ రోడ్డు పనులను పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గౌరారంలో అంగన్‌వాడీ మాడల్ భవన నిర్మాణాన్ని పరిశీలించారు. కిచెన్, స్టోర్ రూమ్, క్లాస్ రూమ్, ప్లే ఏరియాను పరిశీలించారు. అన్నీ సౌకర్యాల ఏర్పాటుతో అంగన్‌వాడీ మాడల్ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంబడి కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, పీఆర్ ఇఇ నాగేంద్రం, సీసీ వెంకటయ్యగౌడ్, పులిందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

### ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతించిన అధికారులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 05): తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. కందుకూరు మండలంలోని మూడు పరీక్ష కేంద్రాలలో ఉదయం 8 గంటలకే విద్యార్థులు చేరుకున్నారు. ఒక్క నిమిషం ఆలస్యం నిబంధనను ఈసారి తొలగించారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చి విద్యార్థులను అనుమతించారు.విద్యార్థు హాల్ టికెట్లు క్షణంగా పరీలించిన తర్వాత విద్యార్థులను పరీక్ష కేంద్రాలలోకి అనుమతించారు. పరీక్ష కేంద్రాలు వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు.



# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి

### పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ సందర్శించిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 05):శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ అధికారులు కృషి చేయాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు.పోలీసుస్టేషన్ కు వచ్చే భాదితులతో సిబ్బంది వారి సమస్యను తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకోని వెళ్లి సమస్య పరిష్కరించాలని కోరారు.బుధవారం అయన రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారుల, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ లక్ష్మి కాంత్ రెడ్డి, ఇన్స్ పెక్టర్ గురువా రెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలకు రైతు భరోసా....!

- ప్రభుత్వ ధనాన్ని లూటీ చేస్తున్న ఘనులు
- అధికారుల చాటున యథేచ్ఛగా బట్టీల వ్యాపారులు
- విచ్చలవిడిగా సహజ వనరుల విధ్వంసం
- అధికారుల అండతో రెచ్చిపోతున్న అక్రమార్కులు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 05):కుల్కచర్ల మండల పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండానే కొందరు అక్రమార్కులు యథేచ్ఛగా ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తూ, ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టేస్తున్నారు. నిబంధనలకు



విరుద్ధంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇటుకబట్టీలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎక్కడికక్కడ ఇష్టారాజ్యంగా ఇటుక బట్టీలు ఏర్పాటు చేస్తూ అక్రమ వ్యాపారులు నిబంధనలు బేఖాతరు చేస్తున్నారు. కుల్కచర్ల మండలంలో అంతారం, ఘనాపూర్, అల్మాస్ ఖాన్ పెట్, కుల్కచర్ల, బొంరెడ్డి పల్లి, పటేల్ చెరువు తండా, అల్లాపూర్, గండి చెరువు గ్రామ శివారులో నిర్మించిన ఇటుకల తయారీదారులు గత కొన్ని సంవత్సరాలుగా సుమారు 50, ఎకరాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా బట్టీలను నిర్మించి కమర్షియల్ స్థలంగా వాడుకుంటున్నారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. వ్యాపార భూమిగా మారిన స్థలానికి గత ప్రభుత్వం రైతుబంధు కూడా చెల్లించినట్టు సమాచారం. మరో వైపు ఇటుక బట్టీ ద్వారా వచ్చే , పొగ, కాలుష్యం వల్ల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పరిసర ప్రాంతాల రైతులు ఆందోళన చెందుతున్నారు. మరికొందరికి ఇటుకబట్టీల వల్ల పంట దిగుబడి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా 3లో

సూర్య
www.suryaa.com
గురువారం
6 మార్చి 2025

# ఘనంగా జరిగిన బడంగ్‌పేట్ లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాల వార్షికోత్సవం




బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 05): బడంగ్పేట్ లార్డ్స్ ఒలంపియాడ్ 20వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. 20వ వార్షికోత్సవంలో రిథం 2025 ఈ వార్షికోత్సవ వేడుకకు లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం చైర్మన్ సిద్ధల బీరప్ప వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాసరెడ్డి ఒలంపియాడ్ ప్రిన్సిపల్ భాను శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బడంగ్పేట్ మున్సిపల్ భవనానికి ఎదురుగా మినీ ఫంక్షన్లలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గాంధీ ఆసుపత్రి డాక్టర్ శ్రావణ్ కుమార్ హాజరై ఆయన మాట్లాడారు... ఎన్ని తరాల వారికైనా తరగని అది ఎంత పంచితే అంత విద్యార్థులు నేటి సాంకేతిక విద్యను సక్రమంగా ఉపయోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా ముఖ్య అతిథులలో నీలోఫర్ ఆసుపత్రి డాక్టర్ మంచిరెడ్డి మాధురి రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులలో నిరంతరమైన కృషి ఎంతో అవసరమని, జీవితంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక లక్ష్యం ఉండాలని నిరంతర శ్రమ అవసరము అని తెలిపారు. ఈ కార్యక్రమాని ఉద్దేశించి మరో ముఖ్య అతిథి మన్నే నరేష్ కుమార్ ఐఏఎస్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి విద్యార్థిని ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి నిర్విరామంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఈ అభ్యాస్ అధినేత డాక్టర్ ఫణి పవన్ పాల్గొని వారు మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లలతో విలువైన సమయాన్ని గడిపి వారి మానసిక ఒత్తిడిని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ... తల్లిదండ్రులకు యాజమాన్యం పై ఉన్న అమితమైన నమ్మకం వారి ప్రోత్సాహంతో అధ్యాపక బృందం అహర్నికల కృషి పిల్లల పట్టుదల మా విజయానికి కారణాలని అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు మనస్ఫూర్తిగా తెలిపారు. లార్డ్ స్కూల్లో విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించే విషయాల్లో ముందు ఉంటామని తెలిపారు. విద్య అనేది నిరంతరమైన ప్రక్రియ అని తెలుపుతూ మా దగ్గర ఉన్న ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థుల కష్టపడుతూ విద్యార్థులతో మమేకమై విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడంలో సఫలీకృతం అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డీన్ సతీష్ కుమార్, లార్డ్స్ ఐఐటి బ్రాంచ్ ప్రిన్సిపల్ భానూరు శ్రీనివాసరెడ్డి, బడంగ్పేట్ బ్రాంచ్ ప్రిన్సిపల్ సంతోష్, ప్రైమరీ బ్లాక్ ఇన్చార్జి రేఖా, అన్ని బ్రాంచెస్ ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయుని విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.



# మహిళల అభ్యున్నతికి నిరంతరం తోడ్పాటు ఉండాలి : ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్







శంషాబాద్ మేజర్ న్యూస్ (మార్చ్ 05) : మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, శంషాబాద్ వై ఎన్ ఆర్ గార్డెన్ లో సిరి స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో ఎక్స్ మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారన్నారు. ఇది హర్షించదగ్గ విషయమే అయినా అక్కడక్కడ కొన్ని చోట్ల ఆడవారికి జరుగుతున్న అఘాయిత్యాలను, అన్యాయాలను ఎదుర్కొనుటకు మీరు నారి శక్తితో అబలలు కాదు సబలాలు గా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

అలాగే మహిళలు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం ఇచ్చే పథకాలను సద్వినియోగం చేసుకుని ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ లీడర్ గణేష్ గుప్తా, ఎక్స్ మున్సిపల్ చేయిర్ పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి, ఎక్స్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ఎక్స్ ఏఎంసీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ మరియు సిరి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

## –బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 05): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలను సహించేది లేదని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర తెలిపారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ పీ అండ్ టీ కాలనీలోని స్పెషల్ బ్లాక్‌లో అనుమతి లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలోఎక్కడ అక్రమ నిర్మాణాలు చేపట్టినా సహించేది లేదన్నారు. ఈ మేరకు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలన్నారు. ఎక్కడైనా అక్రమ నిర్మాణాల విషయం తమ దృష్టికి తీసుకువస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్‌పేట్‌లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి కమిషనర్ సరస్వతికి వినతి

## "బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి రామిడి వీర కర్ణ రెడ్డి"



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 05):పెరుగుతున్న ఎండల వేడి నేపథ్యంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు ప్రయాణికులకు తాగునీటి అవసరం ఎంతో ఉందని ముఖ్యంగా ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రధాన చౌరస్తాలలో తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉంచాలని బడంగ్పేట్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డి లతో కలిసి మున్సిపల్ కమిషనర్ సరస్వతికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు చిత్రం శ్రీనివాస్, మహిళా మోర్చా నాయకురాలు నివేదిత,అగ్రి శెట్టి సైదులు, ప్రవీణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుడు కుమ్మరి శ్రీనివాస్‌ను పరామర్శించిన మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి



షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చ్ 05 ) :షాబాద్ మండలంలోని కుమ్మరిగూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కుమ్మరి శ్రీనివాస్ తండ్రి కుమ్మరి నర్సింలు మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి బుధవారం కుమ్మరి గూడ గ్రామానికి వెళ్లి కుమ్మరి నర్సింలు మృతదేహం వద్ద పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుమారుడు కుమ్మరి శ్రీనివాస్ తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆయన వెంట గ్రామ మాజీ సర్పంచ్ పోనమోని కేతన రమేష్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీశైలం, అవిలాష్ గౌడ్, నర్సిరెడ్డి తదితరులున్నారు.

### డ్రగ్స్,గంజాయి పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఏసిపి కెవిపి రాజు.



మంచాల, మేజర్ న్యూస్,( మార్చి 05) : మండల పరిధిలోని నోముల గ్రామంలో బుధవారం గ్రామస్తులకు డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాల పట్ల ఇబ్రహీంపట్నం ఏసీపీ కెవిపి రాజు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టరేట్ పట్టా అందుకున్న మంచాల యువకుడు



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 05) : మండల కేంద్రానికి చెందిన జంగాళ్ల నాగరాజు ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. గణిత విభాగంలో ప్రొఫెసర్ రమేష్ బాబు పర్యవేక్షణలో చేసిన పరిశోధనలకు గానూ ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా లభించింది. ఒక సాధారణ కుటుంబంలో పుట్టి పెరిగిన నాగరాజు పిహెచ్‌డీ డాక్టరేట్ పట్టా పొందడంతో ప్రోత్సాహించిన తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు, స్నేహితులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. డాక్టరేట్ పట్టా పొందిన నాగరాజును స్నేహితులు, మేధావులు, బంధువులు పలువురు అభినందించారు.

# బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుంది - రవి గౌడ్



యాచారం, మేజర్ న్యూస్ (మార్చి 5): నమ్ముకున్న వారికి భరోసా ఇస్తూ, బాధ్యతగా ముందుకు సాగిపోవడం బి ఆర్ ఎస్ పార్టీ గొప్ప లక్షణం, ఆపద ఉన్న ప్రజలకైనా, పార్టీ కార్యకర్తలకైనా వెన్నంటే ఉండి ధైర్యాన్నిచ్చే పార్టీ బి ఆర్ ఎస్ అని నల్లవెల్లి టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు, జాగృతి యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాసాని రవి గౌడ్ అన్నారు. నల్లవెల్లి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త, జాగృతి యూత్ మెంబర్ రషీద్ తండ్రి రసూల్ మరణించడంతో బుధవారం గ్రామ శాఖ టిఆర్ఎస్ పార్టీ, జాగృతి యూత్ సభ్యులు రషీద్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాసాని రవి గౌడ్ 15,500 రూపాయలు రషీద్ కుటుంబానికి అందజేశాడు, అనంతరం నల్లవెల్లి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రషీద్ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. రవి గౌడ్ మాట్లాడుతూ... రషీద్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, ఏ కష్టం వచ్చినా బిఆర్ఎస్ పార్టీ, జాగృతి యూత్ ఉందని మర్చిపోవద్దని రషీద్ కు తెలుపుతూ వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నల్లవెల్లి టిఆర్ఎస్ పార్టీ నాయకులు, జాగృతి యూత్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రేపటి నుండి ఘనంగా రుక్మిణి పాండురంగ స్వామి 22వ వార్షిక మహోత్సవం..

## ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్న ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కరణం నాగేశ్వరరావు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 05):కుల్కచర్ల మండలం పరిధిలోని బండవేల్కిచర్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ రుక్మిణి పాండురంగ స్వామి 22 వార్షికోత్సవ మహోత్సవం రేపటి నుండి ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కరణం నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శుక్రవారం ఉదయం 7 గంటలకు ధ్వజారోహణం, స్వస్తి పుణ్యాహవాదనము, శ్రీవారికి విశేష పంచామృతాభిషేకం జరుగును. సాయంత్రం 5 గంటలకు శకతోత్సవం నిర్వహించి రాత్రి 8 గంటలకు ప్రదోష పూజ తోట్లి సేవ జరగనున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం 6 గంటలకు సుప్రభాత నిర్మల్య విసర్జన జరుగును, రాత్రి 8 గంటలకు శ్రీవారికి విశేష పంచామృత అభిషేకం జరుగును, సాయంత్రం 7 గంటలకు పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించి తదుపరి భజనలు నిర్వహిస్తారు. ఆదివారం 6 గంటలకు సుప్రభాత సేవ నిర్మల్యా విసర్జన జరుగును, ఉదయం 8 గంటలకు శ్రీవారికి విశేష పంచాభిషేకం జరుగును, ఉదయం 11:15 నిమిషాలకు శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి వారాలకు కళ్యాణ ఉత్సవం జరుగును అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# ప్రతి వ్యక్తి దైవచింతన అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది : స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

మోమినన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 05): సమాజంలో ప్రతి వ్యక్తి తన నిత్య జీవితంలో ఆధ్యాత్మిక చింతన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం మోమినిపేట మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఉత్సవాలలో పాల్గొని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన భక్తులనుదేశించి మాట్లాడుతూ గ్రామంలో గల దేవాలయాల్లో ప్రతి ఏడాదికి ఒకసారి గ్రామ దేవతల ఉత్సవాలను నిర్వహించుకోవడం వలన గ్రామాలు శస్యశ్యామలంగా ఉంటాయని భక్తులు ప్రగాఢమైన విశ్వాసాన్ని కలిగి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ పటేల్ చంద్రశేఖర్ అన్నదాత మఠం శివకుమార స్వామి.శ్రీనివాస్ గౌడ్ వెంకటేశం శంకరయ్య జంగయ్య సత్యనారాయణ గౌడ్ శ్రీశైలం మరియమ్మ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ మల్లయ్య నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# కిషోర్ బాబుకు ఘనంగా వీడ్కోలు సన్మానం - సేవలకు కృతజ్ఞతగా ప్రశంసా పత్రం ప్రధానం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 05): ఇటీవల పదవీ విరమణ పొందిన సమాచార పౌర సంబంధాల శాఖ ఫోటోగ్రాఫర్ కిషోర్ బాబుకు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఐ.అండ్.పి.ఆర్ శాఖ బుధవారం ఘనంగా సత్కారం నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి (ఇంచార్జీ) స్వర్ణలత, ఇంజినీరింగ్ విభాగ అధికారి నాగాంజలి, ఇతర శాఖా సిబ్బంది కలిసి కిషోర్ బాబును శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రాన్ని ప్రధానం చేశారు. అలాగే, జిల్లా డి.ఆర్.డి.వో సాంభశివరావు, కలెక్టరేట్ ఏ.ఓ రామ్మోహన్, కలెక్టర్ సీ.సీ.చందన్, పలువురు రెవెన్యూ అధికారులు, మేడ్చల్ జిల్లా స్టాఫ్



రిపోర్టర్లు పన్నాల బాల్ రెడ్డి,కోలా వెంకటేశ్వర్లు,కృష్ణా గౌడ్,రవీందర్,రవి,రవి కిరణ్, రామ కృష్ణ,రేణు,శ్రీరాములు,ప్రసాద్,డిపిఆర్వో కార్యాలయ సిబ్బంది, తదితరులు కిషోర్ బాబుకు ఘనంగా సన్మానం నిర్వహించి, ఆయన చేసిన విశేష సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా డి.పి.ఆర్.వో స్వర్ణలత మాట్లాడుతూ, కిషోర్ బాబు తన సేవా ధృక్పథంతో శాఖకు ఎంతో మేలు చేశారని ప్రశంసిస్తూ, అభ్యుదయకరమైన, ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు.

# కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానానికి రూ. 92.49 లక్షల ఆదాయం



కీసర, మేజర్ న్యూస్ (మార్చి 05): మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానానికి మొత్తం రూ. 92,49,961 ఆదాయం సమకూరిందని ఆలయ ఛైర్మన్ తటాకం నారాయణ శర్మ, ఈఓ సుధాకర్ రెడ్డి లు తెలిపారు. ప్రసాదాలు, వివిధ ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాల టికెట్ల విక్రయం ద్వారా రూ. 63,51,060 ఆదాయం లభించగా, హుండీ లెక్కింపులో రూ. 28,98,901 సమకూరిందని వివరించారు. మంగళవారం ఆలయ మహామండపంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. 2024 బ్రహ్మోత్సవాలతో పోలిస్తే ఈసారి రూ. 14,70,436 అధిక ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు.

వివరమైన ఆదాయ వివరాలు:

అభిషేకం రూ. 9,86,700, స్వామి వారి కళ్యాణం రూ. 16,500, కళ్యాణం కట్నాలు రూ. 21,276, రథం కట్నాలు రూ. 4,451, వీవీఐపీ దర్శనం రూ. 3,89,000, శీఘ్ర దర్శనం రూ. 20,20,800, నంది వాహన సేవ రూ. 9,503, లడ్డూ విక్రయం రూ. 15,54,450, వడ విక్రయం రూ. 1,69,060, పులిహోర విక్రయం రూ. 9,78,720, వీవీఐపీ దర్శనం (ఆన్‌లైన్) రూ. 71,000, హుండీ ఆదాయం రూ. 28,98,901. ఈ మొత్తం ఆదాయాన్ని స్వామి పేరిట కీసర ఎస్బీఐ బ్యాంకులో డిపాజిట్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఫౌండర్ కుటుంబ సభ్యులు, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు,కీసర పోలీసులు, ఆలయ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలకు రైతు భరోసా....!

**మొదటిపేజీ తరువాయి...** ఇంత జరుగుతున్నా అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపణలు వ్యక్తం చేయడం జరుగుతుంది. గత 20 సంవత్సరాల నుండి మండల పరిధిలోని 9 గ్రామాలలో సుమారు 50 ఎకరాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా బట్టీలను నిర్మించి కమర్షియల్ స్థలంగా వాడుకుంటున్నారు. అయితే వ్యాపారానికి అవసరమయ్యే స్థలానికి ఇన్ని సంవత్సరాలు గత ప్రభుత్వం ఏ ప్రాతిపదికన రైతు బంధు పేరిట డబ్బులు రైతు ఖాతాల్లో జమ చేయబడ్డాయో అధికారులు తెలియచేయాలని పలువురు డిమాండ్ చేశారు.

అధికారులు స్పందించి రైతు భరోసా పథకం ద్వారా వచ్చిన డబ్బును రికవరీ చేయాలని పలువురు డిమాండ్ చేశారు. ఇటుకబట్టీల వల్ల గ్రామీణ ప్రాంతాల భూముల్లో దిగుబడి రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. ఇంకోవైపు ఇటుక వ్యాపారం సాగుతున్న స్థలాలను వ్యవసాయ భూములుగా చూపిస్తూ, రైతు భరోసా పేరిట ప్రభుత్వానికే టోకరా వేస్తున్నారని పలువురి అభిప్రాయం. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు వేళాయే!

★ కేశవరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ
★ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
★ టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



శామీర్‌పేట, మేజర్ న్యూస్, (మార్చి, 5):తెలంగాణలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, గృహలక్ష్మి పథకం కింద పేదల కోసం ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తోంది. ఈ క్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకునే పార్టీ. మడమ తిప్పని పార్టీ. గత ప్రభుత్వంలో ఈ గ్రామాన్ని మాజీ సీఎం కేసీఆర్ దత్తత తీసుకున్నా, 10 ఏళ్లలో కనీసం ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కూడా మంజూరు చేయలేదు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వంలో కేవలం ఏడాదిలోనే ఈ గ్రామానికి 106 ఇండ్లు మంజూరు అయ్యాయి. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ భూమి పూజ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ గోనె హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, విశ్వేశ్ గుప్తా, మాజీ సర్పంచులు దోసకాయల వెంకటేష్, బాల్ నరసింహా, ఎండి యూసఫ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్, గుర్రం బస్వా రెడ్డి, వంగ భూపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గౌతమి, బిల్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి పెద్దమ్మ ఆలయంలో అన్నదానం



శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 05): తూము కుంట మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో బుధవారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించడంతోపాటు భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. వెంకట శ్రీనివాస్, సత్య ఫణింద్ర లు వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రేమతో సమర్పించిన అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం దాతలను ఘనంగా సన్మానించారు.

# విద్యారంగం అభివృద్ధి చెందితేనే పేదరిక నిర్మూలన : ప్రొఫెసర్ హరగోపాల్



పరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 05) : సమాజంలో విద్యా రంగం అభివృద్ధి చెందినపుడే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ప్రొఫేసర్ హరగోపాల్ అన్నారు. మొగిలిగిద్ద పాఠశాల 150 వ వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయడంలో సహాయ సహకారాలు అందించిన వారికి కృతజ తలు తెలియజేశారు. ఈ సందర్భంగా బుదవారం మొగిలిగిద్ద గ్రామంలోని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 12 శాతం విద్యారంగానికి నిధులు కేటాయిస్తే, పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్టంలో అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ సగానికి తగ్గించి ఆరు శాతం నిధులను కేటాయించి విద్యను నిర్లక్ష్యం చే శాడన్నారు. పదేళ్ళ కాలంలో ఎన్నోసార్లు విద్యారంగానికి నిధులు కేటాయించాలని కోరినా పట్టించుకోలేదన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తరువాత 12 శాతం నిధులను విద్యారంగానికి



కేటాయించాలని కోరితే అందుకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే మొగిలిగిద్ద పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కష్టపడాలని పిలుపునిచ్చారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం ఉంటుందని, మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని ఇందుకు మొగిలిగిద్ద పాఠశాల ఆదర్శంగా నిలవాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే చొరవతో సీఎం రేవంత్ రెడ్డి పాఠశాల 150వ వార్షికోత్సవ కార్యక్రమానికి వచ్చి పాఠశాల అభివృద్ధి కోసం నిధులు ఇవ్వడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయడం కోసం కృషిచేసిన వారిని శాలువా కప్పి ఆయన సన్మానించారు.

# పెండింగ్ పాలబిల్లులకై రోడ్డెక్కిన పాడిరైతుల అరెస్ట్ అప్రజాస్వామికం

**–కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, మాజీ సర్పంచ్ ద శరథ్‌నాయక్, లక్ష్మినర్సింహ్మారెడ్డిలు**





కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 05): పెండింగ్‌లో ఉన్న తమ పాలబిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ కడ్తాల్ మండలంలో పాడి రైతులు రోడ్డెక్కారు. కడ్తాల్ మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం పాడి రైతులకు పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో ప్రజాభవన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్, కడ్తాల్ మాజీ సర్పం చ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డిలు స్థానిక నాయకులతో కలిసి పాడి పశువులతో మహా పాదయాత్ర చేసుకుంటూ ప్రజాభవన్‌కు బయలుదేరారు. దీంతో వారిని కడ్తాల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ జడ్‌పిటిసి, మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ పాడి రైతులకు బిల్లులు వ్వకుండ వేదించడం ఎంతవరకు సమంజసమన్నారు. నెలలు గడుస్తున్న పాడి రైతుల పెండింగ్ బిల్లులు చెల్లించక రేవంత్ సర్కార్ కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ అస మర్ధ విధానాలను ప్రశ్నిస్తే అరెస్టుల పర్వాన్ని కొనసాగిస్తుందని విమర్శించారు. త్వరితగతిన పెండింగ్‌లో ఉన్న పాల బిల్లును చెల్లించకపోతే అసెంబ్లీతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్లను బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వెంకటేష్, మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ , మాజీ ఎంపీటీసీలు గోపాల్ ప్రియ రమేష్, రంగయ్య,బిఆర్ఎస్ నాయకులు జోగు వీరయ్య శ్రీనివాస్‌రెడ్డి, హరిచంద్‌నాయక్, తులసి రామ్ కృష్ణయ్య పాడి రైతులు రాములుయాదవ్, రాజు, పకీర, నాయకులు నర్సింహ్మ, రామచంద్రయ్య, రమేష్, పాండు, సిహెచ్ మహేష్, మల్లేష్, పవన్, మహేష్ , అంజి, శ్రీశైలం, బాబా, అంజద్, రమేష్, సరియా, రవి, శ్రీను, కుమార్, శ్రీకాంత్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కులాల,మతాలకు కాంగ్రెస్ పార్టీ సమాన ప్రాధాన్యత: ఆదిల్ల జంగయ్య



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చి 05):కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాల,మతాలకు సమాన ప్రాధాన్యతను ఇస్తుందని మాజీ ఎంపిటీసి ఆదిల్ల జంగయ్యఅన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఆరు గ్యారంటిలను అన్ని వర్గాల ప్రజలకు అందజేస్తుందన్నారు. బీజేపీ నాయకులు మాత్రం పదవ తరగతి పరీక్షలు ఓ వర్గం మెప్పు కోసం పరీక్షల సమయం మార్చారని గగ్గోలు పెడుతున్నారని, అది వారి దివాళా కోరుతనానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని కులాలు, మతాలకు సమానంగా ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం రాజకీయాలు చేస్తుందని,తెలంగాణకు సవతి ప్రేమ ప్రదర్శిస్తూ ఇతర రాష్ట్రలకు భారీగా నిధులు కేటాయిస్తూ, తెలంగాణకు నిధులు కేటాయించడం లేదని అన్నారు. దమ్ముంటే తెలంగాణలోని బీజేపీ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి చేసి తెలంగాణ అభివృద్ధికి కేంద్ర నిధులు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు.మహేశ్వరం అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం ఇంచార్జ్ కిచెన్నగారి లక్ష్మారెడ్డి, ముఖ్యమంత్రి, మంత్రులతో చర్చించి మహేశ్వరం అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తున్నారన్నారు. బీజేపీ నాయకులు ప్రజల దృష్టి మల్లించడానికి చౌక బారు విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. వైఖరి మార్చుకోపోతే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# మట్టి తరలిస్తున్న టిప్పర్‌లు స్వాదీనం



షాద్‌నగర్ , మేజర్‌న్యూస్ (మార్చి 05): రాత్రి వేళల్లో అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ వాహనాలను కేశంపేట పోలీసులు స్వాదీననం చేసుకున్నారు. బుధవారం తెల్లవారుజామున మండల పరిధిలోని బైర్‌ఖాన్‌పల్లి గ్రామ శివారులో మట్టి తరలింపు జరుగుతుందనే సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న పోలీసులు రెండు టిప్పర్ వాహనాలను గుర్తించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని ఇతరప్రాంతాలకు తరలిస్తున్న టిప్పర్ వాహనాలను అదులోనికి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ విషయమై సంబందిత టిప్పర్ యాజమానులపై కేసు నమోదు చేసినట్లు సిఐ నరహరి తెలిపారు. మట్టి తవ్వకాలు, అక్రమ రవాణా చేస్తే చట్ట పరమైన చర్యలు ఉంటాయని సిఐ హెచ్చరించారు.

# నేదునూరును మున్సిపాలిటీలో కలపాలి

## కెఎల్ఆర్‌కు విజ్ఞప్తి చేసిన నాయకులు, గ్రామస్తులు

కందుకూరు,మేజర్‌న్యూస్ (మార్చి 05): మండలంలోని నేదునూరు గ్రామ పంచాయతీని కందుకూరు మున్సిపాలిటీలో కలపాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి నాయకులు,గ్రామస్తులు కలిసి వినతిపత్రం అందించారు. బుధవారం తుక్కుగూడలోని కెఎల్ఆర్ కార్యాలయంలోని నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు. కందుకూరు మండలంలోని కొన్ని గ్రామాలను ఫోర్త్‌సీటిలో విలీనం చేయడానికి మొగ్గు చూపుతున్నట్లు ప్రభుత్వం ఆలోచిస్తునట్లు తెలుస్తుందని తెలిపారు. కందుకూరు మండలంలోని పెద్ద గ్రామ పంచాయతీ నేదునూరు మహేశ్వరంలో ఏర్పాటు చేయబోయే మున్సిపాలిటీలో కలపడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు కనబడుతుందని కెఎల్ఆర్‌తో విన్నవించుకున్నారు. కందుకూరు మండలంలోని గ్రామాలను గ్రామపంచాయతీలుగా ఉండాలని, లేనిచో పోర్త్ సీటీలో వీలీనం చేస్తే మండలంలోని మొత్తం గ్రామాలను కలిపే విధంగా కృషి చేయాలని ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టి



తీసుకెళ్లాలని కెఎల్ఆర్‌ను నాయకులు కోరారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంతప్రభాకర్‌రెడ్డి,మండల కోఆర్డినేటర్ ఎండి అప్జల్‌బేగ్, సింగిల్ విండో డైరెక్టర్ సాధ పాండురంగారెడ్డి, నాయకులు సోలిపేట అమరేందర్‌రెడ్డి, ఇంద్రకంటి రాకేష్ గౌడ్, గంగుల మాధవరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బొర్ర సురేష్, అంకగల్ల దర్శన్ సబావత్ కృష్ణా నాయక్, ఏ.వెంకటయ్య, కె.మహేందర్,పాండు, ఏ. భిక్షపతి, జంగిలి, శ్రీరాములు,ఆద్రాల నర్సింహ, కె.రమేష్, డి.భాస్కర్, ఏ.నాని, జి.శ్రీకాంత్, ఏ.నర్సింహ, వెంకటేష్, గోపన్ శ్రీను, దామోదర్, బి. ప్రభాకర్,బి.శంకర్,బి.రవి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో బీటీఆర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

**ప్రభుత్వ పాఠశాలకు పర్నీచర్ అందజేత**



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( మార్చి 05): తుమ్మలూరు గ్రామ పంచాయతీ పరిధిలోని బీటీఆర్ (మ్యాక్ ప్రాజెక్ట్) ఒనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సామాజిక సేవలో పాల్గొన్నారు.మహేశ్వరం మండంలోని తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలకు ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం దాతలు డి.జె జగన్నాథరెడ్డి,రాజు,ఎస్.నర్సింహరెడ్డి(సింహరెడ్డి)లు కలిసి పర్నీచర్ అందించారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తమ అసోసియేషన్ ద్వారా భవిష్యత్‌లో మెరుగైన సదుపాయాలు అందించడం కోసం ఎల్లవేళలా అండగా ఉంటామని ఈసందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిప్రకాష్, అసోసియేషన్ సభ్యులు జెఎస్ఎన్.రెడ్డి,కె.నాగేశ్వరావు, ఎన్.చంద్రశేఖర్, గ్రామ యువకులు యాదగరి,బాబు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





కొడంగల్, మార్చి 5 (మేజర్‌న్యూస్): అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కడా కార్యాలయంలో కొడంగల్‌లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలపై వికారాబాద్, నారాయణపేట జిల్లాల కలెక్టర్‌లు ప్రతీక్‌జైన్, సిక్తా పట్నాయక్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌లు మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు నిర్మాణ పనులు, విద్యుత్, తాగునీరు, మిషన్ భగీరథ పైపులైన్‌లు, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖల ద్వారా ఇప్పటికే మంజూరైన వివిధ అభివృద్ధి పనులు, కాంట్రాక్టర్‌లతో పాటు జాయింట్ ఇన్‌స్పెక్షన్ పూర్తయిన పనులను నాలుగు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇడబ్ల్యూ ఐడీసీ ద్వారా మంజూరైన బీసీ బాలుర గురుకుల పాఠశాలలు, డిగ్రీ, జూనియర్ కళాశాలల కోసం ప్రారంభించిన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. దౌల్తాబాద్ కేజీబీవీ, పీహెచ్‌సీ, బొంరాస్‌పేట్ మండలంలో చేపట్టే పాఠశాల భవనం, అంగన్‌వాడీ, మహిళా సమాఖ్య, గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు నివేదిక తయారు చేయాలని సూచించారు. ఆర్అండ్‌బీ ద్వారా చేపట్టే పనులు, వెటర్నరీ, వైద్య కళాశాలలకు సంబంధించిన పనులను త్వరలో ప్రారంభించాలన్నారు. దుద్యాల, హకీంపేట్ రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి ఫోటోలను ప్రతీ రోజు గ్రూపులో అప్‌లోడ్ చేయాలన్నారు. పనులు జరుగుతున్న క్రమంలో ఏవైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అదే విధంగా వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుడంఆ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కొడంగల్‌లో ప్రభుత్వాసుపత్రి భవనం, ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. సమావేశంలో కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, నారాయణపేట ఆర్‌డీవో రాంచందర్, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్అండ్‌బీ ఎస్ఈ వసంత్‌నాయక్, విద్యుత్ శాఖ ఎస్ఈ లీలావతి, ఈడబ్ల్యూఐడీసీ ఇ వై.వి.రాంకుమార్, ఇంజనీరింగ్ విభాగం ఇఇ, డీఈలు, అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## – టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్





ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 05) : అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి ఘణపూర్‌లో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డితో కలసి బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల హామిలను దశలవారిగా అమలు చేస్తుందని అన్నారు. ఇందిమ్మ రాజ్యం స్థాపించడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమన్నారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయలేనిది తాము 14 నెలలో చేసి చూపించామని పేర్కొన్నారు. ఘణపూర్ పరిధిలోని లింగాపూర్, ఇందిరా నగర్, పకీర్ టెక్యా తండాలలో 70 ఇళ్లను పైలేట్ ప్రాజెక్టు కింద తీసుకోని ముందుగా 27 ఇళ్లకు బుధవారం భూమి పూజ చేసినట్లు తెలిపారు. అనంతరం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ గుప్తా, ఇంచార్జి మేనేజర్ కవిత యాదవ్, కాంగ్రెస్ పార్టీ బీ–బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మాజీ సర్పంచ్‌లు వేములు మమతమహేష్ గౌడ్, రూప్ సింగ్ నాయక్, బద్దం గోపాల్ రెడ్డి, అబ్బసాని యాదగిరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుగూరి మచ్చేందర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, నాయకులు కొంతం అంజిరెడ్డి, వేముల గోవర్ధన్ గౌడ్, వేముల సత్తయ్య గౌడ్, వేముల పరమేష్ గౌడ్, ఉల్లి అంజనేయులు యాదవ్, కడుపోల్ల మలేష్, కుతాడి రవి, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, గర్జకుంట నర్సింహా, కొరుబోతు నాగరాజు, ఎస్టీ సెల్ మేడ్చల్ నియోజవర్గం అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి నానావత్ శివాజీ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి ఎన్నేపల్లి నందు తోట్ల ఎల్లమ్మ తల్లి సహిత పరశురామ నాగప్రతిష్ట మహోత్సవం

- భక్తులు,ప్రజలు అధికసంఖ్యలో హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- ఆలయ పున: నిర్మాణ కర్త, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జే. రత్నారెడ్డి






వికారాబాద్,మేజర్‌న్యూస్(మార్చి 05)ః వికారాబాద్ పట్టణంలోని ఎన్నేపల్లిలో తోట్ల ఎల్లమ్మ తల్లి సహిత పరశురామ నాగ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఈనెల 7వ తేదీ నుండి 9వ తేదీ ఆదివారం వరకు నిర్వహించడం జరుగుతుందని ఆలయ పున: నిర్మాణ కర్త, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జే. రత్నారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 7వ తేదిన ఉదయం 8 గంటలకు గోపూజ, ధ్వజారోహణం, 9 గంటలకు మంటప ప్రవేశం, అఖండ దీపారాధన తో పాటు మధ్యాహ్నం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం ఏడు గంటలకు గీతా వాహిని బృందం వికారాబాద్ వారిచే గీతా పారాయణం, లలితా సహస్రనామ పారాయణం ఉంటుందని తెలిపారు. 8వ తేదీన 8:30 గంటలకు ఆవాహిక పూజ నవగ్రహ ఆవాహనం, హోమం, వాస్తు ప్రతిష్ట, హోమాలు, సామూహిక హోమాలు జరుగుతాయన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు హారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. చివరి రోజు 9వ తేదీ ఆదివారం ఉదయం ఆవాహిత పూజ, పిండి కాన్యాసం, విగ్రహాల మందిర ప్రధిక్షణ ఉంటుందన్నారు. ఉదయం 10ః53 నిమిషాలకు యంత్ర ప్రతిష్టా విగ్రహ ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట బలిపూర్ణాహుతి నైవేద్యం హారతి తీర్థ ప్రసాద వితరణ జరుగుతాయన్నారు. ప్రతినిత్యం సాయంకాలం 6:30 గంటల నుండి ఏడు గంటల వరకు సాయంకాల పూజ హారతి మంత్రపుష్పం జరుగునని తెలిపారు. అంతేగాక ప్రతిరోజు భజన కార్యక్రమం, ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, పలు వురు ప్రముఖులు పాల్గొంటారని,కావున ఈ మహోత్తర కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు.

# ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోతున్న రైతులకు త్వరగా సెటిల్ చేసి పనులు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 05)ః జిల్లా లోని నేషనల్ హైవే మరియు వివిధ ప్రాజెక్టుల భూసేకరణకు సంబంధించి సంబంధిత అధికారులతో బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నేషనల్ హైవేతో పాటుగా జిల్లా లోని వివిధ ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోతున్న రైతుల సమ్మతితో త్వరితగతిన భూ సేకరణ అవార్డు పాస్ చేయాలని ఆదేశించారు. వివాదంలో గల భూములకు సంబంధించి నష్ట పరిహారం ఆయా కోర్టులలో డిపాజిట్ చేసి భూ సేకరణ ప్రాసెస్ పూర్తి చేసి ఆయా ప్రాజెక్టుల పనులు చేపట్టవలసిందిగా సంబంధిత అధికారులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఇంజనీర్లు ,సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# మత సామరస్యానికి ప్రతిక ఇఫ్తార్ విందులు



చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 05)ః చౌడాపూర్ మండల కేంద్రంలో పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం చెన్నయ్య, నర్సింలు, సిద్దయ్య, ఇఫ్తార్ విందు ఇచ్చి ఇఫ్తార్ విందులో పాల్గొని సామూహిక అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి దీక్ష విడిపించారు. సర్వమత సారం ఒక్కటేనని మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఇఫ్తార్ విందు ఇచ్చిన చెన్నయ్య ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్, సిద్దయ్యలని ముస్లిం సోదరులు శాల్వతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం,హిందూ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 05)ః దోమ మండల పరిధిలో ని గుండాల గ్రామానికి చెందిన కుర్వ పెద్ద బసప్ప అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మరణించారు. గ్రామ పెద్దలు తెలుసుకొని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పరిగి మార్కెట్ డైరెక్టర్ పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డివిషయం తెలుసుకొని కుటుంబ సభ్యులకు ఓదార్చే కుమారులకు కుర్వ గోపాల్ కు ధైర్యం చెప్పి ఆర్థిక సాయం రూ. 5000 అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఆర్‌రామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఓటర్ బాలప్ప,మాజీ వాడు నెంబర్ ఎర్ర బాలప్ప,కురువ లింగప్ప,కురువ కిష్టప్ప, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



- మొదటి రోజు 269 హజరు, 17 మంది గైర్హాజరు
- పరీక్ష కేంద్రంను పరిశీలించిన తహసీల్దార్ ఎంవివి ప్రసాద్
- ఇంటర్ ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ పూర్ణిమ



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 05) : ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు ఉదయం ఆలయాల్లో పూజలు చేసి మొదటి సంవత్సర పరీక్షలకు హాజరయ్యారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల రాకతో పరీక్ష కేంద్రం వద్ద సందడి కనిపించింది. ఉదయం 8.30 గంటల నుంచే విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. నిర్దేశించిన సమయం 9గంటలకు పరీక్ష మొదలయ్యింది. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 144 సెక్షన్ అమలు చేశారు. బుధవారం మొదటి సంవత్సరం విద్యార్థులు 296 మంది హాజరవ్వగా, 17 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ తహసీల్దార్ ఎంవివి ప్రసాద్ తనిఖీ చేశారు. ఆయన వెంట ఇంటర్ ఎగ్జామ్ చీఫ్ సూపరిండెంట్ పూర్ణిమ ఉన్నారు.

# కోళ్ళ ఫారాలపై చర్యలు చేపట్టాలని అధికారులకు వినతి





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 5) : మండల పరిదిలోని వెంకట్రావు పేట గ్రామ శివార్లలోని పచ్చని పంటపొలాలలో షాలిమార్ హచరీస్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం కోళ్ళ ఫారాలు నిర్మించి ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని గ్రామస్థులు బుధవారం స్థానిక తహసీల్థార్ నాగార్జున, ఎంపిడీఓ శ్రీకాంత్, ఎస్ఐ శ్రీకాంత్‌లకు పిర్యాదు చేసారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ బల్సులపల్లి గ్రామపంచాయతీ పరిదిలో సర్వే నెం. 105/పి,106/పి – 154/పి లో శాలిమార్ హచరీస్ లిమిటెడ్ వారు ఇప్పటికే 8 కోళ్ళ ఫారాలను బల్సులపల్లి గ్రామానికి అనుకొని ఉన్న భూములలో నిర్మించి ప్రజలకు ఇబ్బంది పెడుతున్నట్లు వారు పేర్కొన్నారు. నూతనంగా మరి కొన్ని కోళ్ళ ఫాంరాలను నిర్మాణం చేపడుతున్నారనీ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కోళ్ళపారాల వలన ఈగలు, దుర్వాసన విపరీతంగా వస్తుందని కోళ్ళ ఫారాల నుండి వెలువడే దుర్వాసన వలన పశువులు మరణిస్తున్నయని తెలిపారు. వర్షాకాలంలో కోళ్ళపారం నుండి వచ్చే దుర్వాసన అందులో ఉండే ఈగల వలన బల్సులపల్లి గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారని తెలిపారు. బల్సులపల్లి, కొలికిరాళ్ళతాండ, కోరింతకుంట తాండ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్నా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి కోళ్ళఫారాలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు రాథోడ్, యూత్ అసోసియేషన్ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గోన్నారు.

# మృతుడి కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్, బిఆర్ఎస్ నాయకుల ఆర్ధిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 05): కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ముత్తి ముసలయ్య బుధవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి ఆనంద్‌లు స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ముసలయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబీకులను పరామర్శించి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయలను ట్రస్ట్ చైర్మన్, మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అందించగా కడ్తాల్ మాజీ వైస్ ఎంపిపి ఆనంద్ 5వేల రూపాయలు, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి 5వేలు మొత్తం 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి అండగా తామున్నామని భరోసానిచ్చారు. ముసలయ్య కుటుంబీకులను పరామర్శించినవారిలో మాజీ ఉపసర్పంచ్ శారద పాండు, నాయకులు నర్సింహ్మా, సిద్ధిగారి వెంకటేష్, అంజి, మహేష్, దాసు, కృష్ణ, శ్రీను, మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలి : రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 5)ః జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కేంద్ర పాలకులు తీసుకువచ్చిన రైతు వ్యతిరేక జాతీయ వ్యవసాయ మార్కెట్‌విధానాన్ని రానున్న అసెంబ్లీ సమావేశాల్లో వ్యతిరేకిస్తూ తీర్మానించాలని కోరారు. జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని, పంటలకు మద్దతు ధరల గ్యారంటి, రుణమాఫీ చట్టం చేయాలని, పంటలకు మద్దతు ధరల గ్యారంటి, రుణమాఫీ చట్టం చేయాలన్నారు. విద్యుత్‌ను ప్రైవేటీకరించవద్దని, కౌలు రైతులకు సంక్షేమ పథకాలన్నింటిని వర్తింపజేయాలన్నారు. రైతులందరికి రుణమాఫీ, రైతుభరోసా వెంటనే ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభులింగం, పి.నాగిరెడ్డి, రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మాధవరెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్‌గౌడ్, జిల్లా నాయకులు ఎం.శివుడు, నారాయణరెడ్డి, సత్తిరెడ్డి, నరసయ్య, సుభాన్‌రెడ్డి, జి.అంజయ్య, పి.సుధీర్, అమృత తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 5) : మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన కడారి యాదమ్మ భర్త యాదయ్య కోడలు మహేశ్వరి ఇటీవల మృతి చెందింది. బుదవారం మహేశ్వరీ ద్వాదశదినకర్మ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మృతురాలి కుటుంబానికి కీర్తిశేషులు ఏమి రెడ్డి సుదర్శనమ్మ అల్వాల్ రెడ్డి, ఏమి రెడ్డి భారతమ్మ మాధవరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు గౌరీ జువెలర్స్ ఏమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఏమి రెడ్డి పాండురంగ రెడ్డిలు మృతురాలి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు తమ వతు సహకారంగా 5వేల రూపాయలు, తలకొండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి గారు 3వేల రూపాయలు, స్థానిక మాజీ సర్పంచ్ దాసరి కిష్టమ్మ 1వెయ్యి రూపాయలు మొత్తం 9వేల రూపాయలను మృతురాలి మామ యాదయ్యకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఏమి రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య, బైకని దశరథం, కడారి యాదయ్య, బైకని నరసింహ, బైకని జంగయ్య, కడారి పెద్ద జంగయ్య, చిన్న జంగయ్య, శ్రీను, సత్య నారి, కిరణ్ తదితరులు పాల్గోన్నారు.

# కమ్మెటలో వైద్య శిబిరం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 5)ః చేవెళ్ల మండలంలోని కమ్మెట గ్రామంలో మలకపేట్ యశోధ ఆసుపత్రి సహకారంతో ఎం.శశిధర్‌గౌడ్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. 200మంది ప్రజలు శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని ఈసందర్భంగా వైద్యులు నవీన్‌కుమార్, మౌనిక, లిఖిత, ఆశోక్, అమర్, సుష్మ తెలిపారు. వ్యాధులను ప్రారంభ దశలో గుర్తించి వైద్యుల సలహా మేరకు చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు ఉన్నారు.

# ఆస్ట్రేలియాపై భారత్ ఘనవిజయం

## సంబరాలలో జల్ పల్లి క్రికెట్ అభిమానులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 05): సెమీఫైనల్ లో ఆస్ట్రేలియాపై టీమిండియా విజయం సాధించి, ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత్ ఫైనల్ కు చేరుకుంది. సెమీఫైనల్ లో టీమిండియా విజయం సాధించడంతో జల్ పల్లి, శ్రీరామ కాలనీ క్రికెట్ అభిమానులు షేర్ సింగ్ యోగి, తదితరులు మంగళవారం బాల సంచాలు పేల్చి సంబరాలు చేసుకున్నారు.

# ఇతర రాష్ట్రాల వ్యాపారులతో అధికంగా నష్టపోతుంది బీసీలే

- ఢిల్లీ సెలూన్లు ఆధునిక యంత్రాలతో బిసి కులవృత్తులో ఆర్థిక సంక్షోభం
- పడమర రాష్ట్ర పెయింటర్లు కార్పెంటర్లు ప్లంబర్లు ఎలక్ట్రీషన్లుతో చితికి పోతున్న సబండవర్గాలు
- ప్రభుత్వం స్పందించకపోతే అడుక్కునే పరిస్థితి
- ఉచితాలకు ప్రలోభాలకు ఆశపడకుండా పనిపై దృష్టి పెట్టండి
- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 05): ఇతర రాష్ట్రాల నుండి వచ్చి మన తెలంగాణ ప్రాంతంలో వ్యాపారాలు ప్రారంభించడంతో గత దశాబ్దాలుగా పైన వ్యాపారులు చేసుకునేవారు భారీ స్థాయిలో నష్టపోతున్నారని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ బుధవారం నాడు ఒక ప్రకటన లో విడుదల చేశారు. వంశాపరంగా వచ్చే వ్యాపారంలో ఉన్న స్థానికులు గుజరాత్, రాజస్థాన్, బీహార్,హర్యానా ప్రాంతాల నుంచి వచ్చి స్థానికంగా వ్యాపారంలతో స్థిరపడడంతో అధికంగా నష్టపోయేది బీసీ కులాలకే చెందినవారేని అన్నారు. ఢిల్లీ సెలూన్ల పేరుతో ఆధునిక యంత్రాలతో వారు వ్యాపారం మెదలు పెట్టడంతో కులవృత్తులపై ఆధారపడి జీవించే బిసి సేవా కులాలు చెందినవారు. ఇతర పనులు చేయలేక వేరే ప్రాంతాలకు వెళ్ళ లేక ఆర్థికంగా నష్టపోయి వీధిన పడుతున్నారని రాజ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. వాయువ్య, పడమర రాష్ట్రాల నుంచి పెయింటర్లు కార్పెంటర్లు ప్లంబర్లు ఎలక్ట్రీషన్లు ఇలా అనేక వృత్తులకు చెందిన స్వయంవృత్తుల వారు పడమర రాష్ట్రాల నుండి రావడంతో సబండవర్గాలకు తీవ్ర నష్టం జరుగుతుంది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే మన ప్రాంతంలో పుట్టి పెరిగిన పేదవారు బహుజనులు అడుక్కునే పరిస్థితి వస్తుంది. చిన్న చాయ్ దుకాణం దగ్గర నుండి బడా షోరూంలో వరకు ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులదే పెత్తనం ఒక్కరి ఒక్కరిగా వచ్చి నేడు యావత్ తెలంగాణ ప్రాంతంలో లక్షలలో విస్తరించారు. ఇతర రాష్ట్ర వ్యాపారులతో ఉపాధి మాత్రం నిల్ నష్టం మాత్రం సంపూర్ణం ఇప్పటికైనా మన ప్రాంత ప్రజలు ఉచితలకు ఆకర్షితులు కాకుండా పనిపై దృష్టి పెట్టాలని రాజ్ కుమార్ కోరారు.

# ఇంటర్ పరీక్షలకు నలుగురు విద్యార్థులు గైర్హాజర్

- చీఫ్ సూపరిండెంట్ అన్వర్
- పరీక్ష కేంద్రంను తనిఖీ చేసిన సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్
- పరీక్ష కేంద్రం వద్ద గట్టి బందోబస్తు : ఎస్ఐ శ్రీదర్‌రెడ్డి









పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 05):ఇంటర్ పరీక్ష మొదటి రోజు నలుగురు విద్యార్థులు గైరాజర్ అయినట్లు పెద్దేముల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ పరీక్షల చీఫ్ సూపర్‌డెంట్ అన్వర్ బుదవారం తెలియచేశారు. పరీక్ష సమయం పూర్తి అయిన తరువాత ఎవరిని అనుమతి ఇవ్వలేదన్నారు.మొదటి రోజు జరిగిన తెలుగు, హింది, వోకేషనల్ పరీక్షలకు 223 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, నలుగురు గైరాజర్ కాగ, 219 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు చెప్పారు. పరీక్ష సెంటర్ వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పరీసరాల్లో 144 సెక్షన్ అమలు చేయడం జరిగిందని , చుట్టు పక్కల ఉన్న జీరాన్స్ సెంటర్‌లను మూయిచడం జరిగిందని పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలియచేశారు.పరీక్ష నిర్ణిత సమయానికి విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యం అయిన కేంద్రంలోని అనుమతించ వద్దని ఇంటర్ బోర్డు నిబందనలు విధించడంతో విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. మొదటి రోజు కావడంతో విద్యార్థులు కాస్త భయందోళనకు గురైనట్లు తెలస్తుంది. పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి పరీక్షకు వచ్చిన విద్యార్థులకు ఎవరు భయపడకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని ధైర్యం కల్పించాడు. అనంతరం ఆల్ ధీ బెస్ట్ చెప్పారు.

★పరీక్ష కేంద్రంను తనికి చేసిన సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్...

పెద్దేముల్ మండల కేంద్రంలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రంను మొదటి రోజు బుదవారం తాండూరు సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ పరీశలించారు. ఎంత మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు... ఎంత మంది గైరాజర్ అయ్యారని చీఫ్ సూపర్‌డెంట్ అన్వర్‌ను అడుగగా మొత్తం 223 మంది విద్యార్థులకు నలుగురు హాజరైనట్లు తెలియచేశారు. విద్యార్థులకు తాగునీటితో పాటు అన్ని వసతులు కల్పించాలని సూచించారు.అంతేగాకుండా సిట్టింగ్ స్కాడ్ క్రిష్ణ , డీఈఓ వెంకటేశ్వర్లు తనికీలు చేశారు.విద్యార్థులకు తాగునీటితో పాటు వైద్య సేవలు కూడ అందుబాటుల్లో ఉంచడం జరిగిందని అన్వర్ తెలియచేశారు.

# సమాజంలో పనిచేసే ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి : మండల విద్యాధికారి మల్లేశం



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 05): నేటి సమాజంలో పనిచేసే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి ఉంటుందని మోమినిపేట మండల విద్యాధికారి మల్లేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ ఎల్ రమేష్ రెడ్డి వృత్తివిద్య ఉపాధ్యాయులు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ఒకవైపు ఉపాధ్యాయ వృత్తి విధులు నిర్వహిస్తూనే మరొకవైపు విద్యార్థులకు ఉపాధ్యాయులకు అవసరమైన వైద్య చికిత్సలు చేస్తూ సమాజంలో అందరి మన్నలను పొందిన వారు రమేష్ రెడ్డి అని కొనియాడారు సమాజంలోని నిరుపేదలకు ఉచిత వైద్యం అందించి పేద ప్రజలు ముందు ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచి మహోన్నత వ్యక్తి రమేష్ రెడ్డి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు బల్వంత్ రెడ్డి మేడ్చల్ ప్రధాన కార్యదర్శి రఘునందన్ రావు. టి టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లేశంప్రధానోపాధ్యాయులు గౌరీ శంకర్ శ్రీలత మాజీ సర్పంచ్ అంగేరి శ్రీనివాస్ రెడ్డి పదవీ విరమణ పొందుతున్న కుటుంబ సభ్యులు శ్రీకర్ రెడ్డి దంపతులు ఉపాధ్యాయ బృందం జిన్నారం మల్లేశం సమ్మయ్య చంద్రశేఖర్ రాములు ఆయా గ్రామాలకు చెందిన పాఠశాలలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బంజార భవనానికి నిధులు మంజూర్‌పై హర్షం



కొడంగల్, మార్చి 5 (మేజర్ న్యూస్): బంజార భవనానికి ప్రభుత్వం నిధులు మంజూర్ చేయడం హర్షనీయమని గిరిజన సంఘం నాయకులు అన్నారు. కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో బంజార భవనం కోసం రూ.3 కోట్ల 65 లక్షలు మంజూర్ చేయడం పట్ల బుధవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి చిత్రపటాలకు గిరిజన సోదరులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతి, సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. గిరిజనులు ప్రభుత్వానికి అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శివరామ్ చౌహాన్, ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్, బాపల్లి సంతోష్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు ధాక్యానాయక్, గోవింద్‌నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, పాండునాయక్, శివరాథోడ్, రాజునాయక్, శివ రాథోడ్, రాజునాయక్, రూప్లానాయక్, చందర్‌నాయక్, నరేశ్‌నాయక్, రవినాయక్, ఉమ్లిబాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందివ్వాలి

## మోడల్ స్కూల్ ప్రిన్స్‌పాల్‌కు అధికారుల ఆదేశం



మర్పల్లి,మేజర్‌న్యూస్ (మార్చి05):విద్యార్థులకు నాణ్య మైనా భోజనం అందివ్వాలని మండల తహసీల్దార్ మునీరోద్దీన్,ఎంపిడిఓ రాజమల్లయ్య,ఎంఈఓ అంజిలయ్యలు మోడల్ స్కూల్ ప్రిన్స్‌పాల్ ప్రమీలను ఆదేశించారు.మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను బుధవారం అధికారులు తనీఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదవు,ఆరోగ్యంగా ఉండాలంటే మంచి భోజనం,మంచి తాగునీటి వలలనే సాద్యమనీ, విద్యార్థులకు మంచి భోజనంతో పాటు మంచి తాగు నీటిని అందివ్వాలని వారు సూచించారు.హాల్‌టికెట్‌లకు 300 రూపాయలు తీసుకున్నట్లు పేపర్‌లలో కథనాలు రావడం పై విలేఖర్లు అధికారులను అడుగగా అలాంటిది ఏమి లేదనీ కొందరు విద్యార్థులు ఇష్టపూర్వకంగానే డోనేషన్‌రూపకంగా ఇచ్చినట్లు తెలిపారు.ఎవ్వరు బలవంతంగా డబ్బులు వసూలు చేయలేదనీ వారు తెలిపారు.

# సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు

## ముఖ్యఅతిథిగా ఆర్బిఓఎల్ సీఈవో శ్రీనివాస్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 05): మండలం పరిధిలోని జక్కేపల్లి సమీపంలోని ఆర్బిఓఎల్ కంపెనీలో సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. కంపెనీ సిబ్బందికి 112 మందికి వైద్య పరీక్షలు, వైద్య సేవలు అందిచడం జరిగింది.వైద్య పరీక్షలు వైరల్ మార్కర్స్ (హెచ్ఐవి/సైఫిలిస్) షుగర్, బీపీ, పరీక్షలు నిర్వహించారు. కంపెనీ సిబ్బంది వారికీ అవగాహనా సంపూర్ణ సురక్ష కేంద్రంలో వివిధ పరీక్షల గురించి ఎడ్స్, ఎస్టీడి నివారణ, ఎచ్ఐవి ఏవిధంగా సక్రమిస్తుంది అనే విషయాలు, 1097 టోల్ ఫ్రీ సేవలు గురించి, ఎఆర్ట్,టీబీ గురించి సెంటర్ తాండూర్ జిల్లా ఆసుపత్రిలో సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్బిఓఎల్ సీఈవో శ్రీనివాస్ రెడ్డి,యాలల్ పీహెచ్ డాక్టర్ జగదీశ్వరి,డాక్టర్,శిరీష,ఎస్ ఎస్ కె,కౌన్సిలర్ పర్వతాలు, ఎస్ఎస్‌కె మేనేజర్ కృష్ణవేణి, ఆశవర్కర్స్,ల్యాబ్ ల్యాబ్ టెక్నీషియన్, ఓఆర్‌డబ్ల్యూ. ప్రకాష్, అనంతప్ప ఆర్బిఎల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతే పురపాలక సంఘం లక్ష్యం : కమిషనర్ బట్టు నాగిరెడ్డి

- పరిసరాల పరిశుభ్రతలో ప్రజలు భాగస్వామి కావాలి
- పరిసరాల పరిశుభ్రత వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయి
- మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో ఎక్కడ ఏ సమస్య ఉన్న నేనున్నానంటున్న కమిషనర్ నాగిరెడ్డి



మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 5) :పరిసరాల పరిశుభ్రత మేడ్చల్ పురపాలక సంఘం లక్ష్యమని మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ బట్టు నాగిరెడ్డి అన్నారు. బుధవారం మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని కేఎల్ఆర్ కాలనీలో మంగళవారం సాయంత్రం జరిగిన కూరగాయల మార్కెట్ వ్యర్థాలను నిర్మూలించే ప్రక్రియ పరిశీలనలో భాగంగా కమిషనర్ ఉదయమే అక్కడికి విచ్చేసి పరిసరాలను పర్యవేక్షించారు. పరిసరాల పరిశుభ్రతలో భాగంగా అక్కడున్న వ్యర్థాలతో పాటు రోడ్డు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాలను స్వయంగా దగ్గరుండి తొలగింప చేశారు. పరిసరాల పరిశుభ్రత సాధ్యమైన క్రమంలోనే పురపాలక సంఘం అభివృద్ధికి సైతం దోహదం చేస్తుందని తద్వారా పురపాలక సంఘం అభివృద్ధి మరింత సుసాధ్యమవుతుందని అన్నారు. పరిసరాల పరిశుభ్రత వల్ల పురపాలక సంఘం పరిధిలో ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని అన్నారు. కావున ప్రజలందరూ విధిగా పరిసరాల పరిశుభ్రత లో భాగం పంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ శంకర్, పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

# అమెరికాలో దుండగుడి కాల్పులు

- కేశంపేటకు చెందిన విద్యార్థి మృతి
- శోక సంద్రంలో కుటుంబ సభ్యులు





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 05): అమెరికాలో ఓ దుండగుడు కాల్పులకు పాల్పడటంతో తెలంగాణ ప్రాంతానికి చెందిన మరో యువకుడు మృత్యువాత పడ్డాడు. బుధవారం తెల్లవారుజామున జరిగిన ఈ సంఘటనలో ఎంఎస్ ద్వితియ సంవత్సరం చదువుతున్న రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రానికి చెందిన యువకుడు దుర్మరణం పాలయ్యాడు. అనుకోని ఈ సంఘటన మృతుడి కుటుంబ సభ్యులతో పాటు స్థానికులను శోకసంద్రంలోనికి నెట్టింది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం .. కేశంపేట మండల కేంద్రానికి చెందిన గంప రాఘవులు, రమాదేవి దంపతులకు కుమారుడు గంప ప్రవీణ్ (27), కూతురు గాయత్రి ఇద్దరు సంతానం. స్థానికంగా వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రాఘవులు తన ఒక్కగానొక్క కొడుకు ప్రవీన్‌ను ఎంఎస్ పూర్తి చేయడానికి 2023 ఆగస్టు నెలలో అమెరికాకు పంపాడు. ప్రస్తుతం అమెరికాలోని మిల్వాకి విస్కాంసిన్ ప్రాంతలో ఉంటూ అక్కడే ఉన్న పెద్ద హోటల్ కాంప్లెక్స్‌లో పార్ట్‌టైం జాబ్ చేస్తూ ప్రవీన్ ఎంఎస్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. 2024 డిసెంబరులో ఇండియా వచ్చిన ప్రవీన్ ఈ ఏడాది జనవరిలో అమెరికాకు తిరిగి వెల్లి పోయాడు. బుదవారం తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు ప్రవీణ్ పనిచేస్తున్న హోటల్ స్టోర్‌లోనికి వచ్చి కాల్పులు జరపడంతో ప్రవీణ్ తీవ్రంగా గాయపడినట్లు, ఆసుపత్రికి తరలించగా మృతిచెందినట్లు అమెరికా పోలీసుల నుండి మృతుడి కుటుంబ సభ్యులు సమాచారం అందుకున్నారు. తమ కుమారుడు అమెరికా నుండి ఇంటికి వచ్చి వెల్లిన 40 రోజుల వ్యవధిలోనే ఇలాంటి వార్త వినాల్సి వస్తుదని అనుకోలేదని, మరో నాలుగు నెలలైతే చదువు పూర్తయ్యేదని రోదిస్తూ ఆ కుటుంబంతో పాటు స్థానికులు శోక సంద్రంలో మునిగిపోయారు.



# ముదిరాజ్‌లకు 13 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- ముదిరాజ్ లను బీసీ ఏ కేటగిరిలో చేర్చాలని డిమాండ్
- జనాభా దామాషిక ప్రకారం చట్ట సభల్లో అవకాశం కల్పించాలి
- ముదిరాజ్ విధ్యార్ధులకు ప్రత్యేక వసతి గృహాలు కల్పించాలి

శంషాబాద్ మేజర్ న్యూస్ (మార్చ్ 05) : తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారి కులాగణన సర్వే జరిపి బీసీ వర్గాల్లో ముదిరాజులే సింహాభాగమనీ అత్యధికం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపిన సందర్భంగా... శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొండుపల్లి ఎమ్.ఎస్ కన్వెన్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ము కార్పోరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆద్వర్యంలో కృతజ్ఞత సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరా రాజ్, మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ముదిరాజ్, నీలం మధు ముదిరాజ్, కాసాని వీరేష్ ముదిరాజ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, అందె బాబయ్య, లు. ముదిరాజుల కృతజ్ఞతా సభకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటీ శ్రీహరి, మెదక్ ఎంపీ గా పోటీ చేసిన నీలం మధు, పరిగి కాంటెస్ట్ ఎమ్మెల్యేగా పోటీచేసిన కాసాని వీరేష్, గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్,అందేల బాబ్బయ్య, గుండు అంజనేయులు ముదిరాజ్ తదితరులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర జనాభాలో ముదిరాజ్ సామాజిక వర్గానికి గుర్తింపునిస్తు కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించి ప్రోత్సహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ముదిరాజులను బీసీ ఏ కాటగిలో చేర్చి 13 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ వర్గాలు ప్రత్యేక దృష్టి సారించాలి విద్య ఆరోగ్య వైద్య రాజకీయ రంగాల్లో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ వర్గానికి ప్రభుత్వంలో ఒక మంత్రి, ఒక ఉప ముఖ్యమంత్రి పదవులు ఇవ్వాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ లకు 13 శాతం స్థానాలను కేటాయించి ఎమ్మెల్యే ఎంపీ స్థానాలు జనాభా దామాషా ప్రకారం కేటాయించాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన పిల్లలు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని వారికి ప్రత్యేక శిక్షణ వసతి గృహాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ శంషాబాద్ మహబూబ్ నగర్ మెదక్ నల్గొండ తదితర జిల్లాల్లో నుంచి ముదిరాజ్ లు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు.



# సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసిని అందజేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్,మేజర్ న్యూస్ (మార్చి 05):ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వికారాబాద్ మున్సిపల్ లోని ఏన్నేపల్లి కి చెందిన అబ్దుల కు చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద 1,25,000 /- రూపాయల విలువ గల ఎల్ ఓ సి ని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చాపల శ్రీనివాస్ ముదిరాజు ఉన్నారు.

# హల్ టికెట్లకు వసూలు చేసిన డబ్బులను విద్యార్థులకు రిటర్న్ చేసిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రమీల

★ఎంఈఓ రిపోర్ట్ ఆధారంగా ప్రిన్సిపాల్‌పై చర్యలు ★డీఈఓ రేణుకా దేవి

సూర్య ఎఫెక్ట్...



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 05):మర్పల్లి మోడల్ స్కూల్‌లో ఇంటర్ హల్‌టికెట్‌కు రూ.300 వసూలు అనే శీర్షికన బుధవారం ప్రచురితమైన వార్తకు జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి స్పందించారు.డీఈఓ రేణుకాదేవి పాఠశాలకు వెళ్లి విచారణ చేయాలని ఎంఈఓను ఆదేశించారు.డీఈఓ ఆదేశాల మేరకు మర్పల్లి ఎంఈఓ అంజిలయ్య మోడల్ స్కూల్‌కు వెళ్లి విచారణ చేశారు.ఎంఈఓ విచారణ రిఫోర్ట్ రాగానే స్కూల్ ఎడ్యూకేషన్ డైరెక్టర్‌కు పంపి ప్రిన్సిపాల్ ప్రమీలపై చర్యలు తీసుకుంటామని డీఈఓ రేణుకాదేవి తెలిపారు.బుధవారం సాయంత్రం ఇంటర్ హల్‌టికెట్ల కోసం విద్యార్థుల నుంచి వసూలు చేసిన డబ్బులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రమీల రిటర్న్ చేశారు.

# కాలేజీలను సందర్శించిన అదనపు కలెక్టర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 05):రంగా రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ ఇంటర్ పరీక్షల సందర్భంగా బుధవారం జల్ పల్లి మున్సిపాలిటి పరిదిలో ని ఓ .ఎస్ డిగ్రీ కళాశాల, గ్లోరీ జూనియర్ కళాశాలను సందర్శించారు.పరీక్షల ఏర్పాట్లను బాలాపూర్ పోలీసులు, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ తో కలసి పరిశీలించారు.అనంతరం అక్కడి నుండి జల్ పల్లి పురపాలక సంఘం కార్యాలయములో ఎల్ఆర్ఎస్ బడ్జెట్, ఆస్తి పన్నుపైన సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో కమిషనర్ వెంకట్రామ్,రెవెన్యూ అధికారులు, అకౌంటెంట్,వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

▶▶ మేడ్చల్ జిల్లాలో తొలి రోజు పరీక్షకు 1,444 మంది విద్యార్థులు గైర్హాజర్ ▶▶ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డిఐఈఓ కిషన్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 05):మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ మొదటి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి ఎం. కిషన్ తెలిపారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని ఆయన వెల్లడించారు.మొదటి పరీక్షకు 69,808 మంది జనరల్ విద్యార్థులకు గాను 68,438 మంది హాజరయ్యారు, 1,370 మంది గైర్హాజరయ్యారు. అలాగే, 1,478 మంది ఒకేషనల్ విద్యార్థులకు గాను 1,404 మంది హాజరయ్యారు, 74 మంది గైర్హాజరయ్యారు.మొత్తంగా 71,286 మంది విద్యార్థులలో 1,444 మంది గైర్హాజరయ్యారు. జిల్లాలో మొత్తం 69,842 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు అధికారులు తెలిపారు.జిల్లాలో ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని డిఐఈఓ వెల్లడించారు. ఉదయం కిషన్ కూకట్‌పల్లిలోని పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షా నిర్వహణను పరిశీలించారు. నియమ నిబంధనల మేరకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి మహర్దశ

★ ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు,అండర్ డ్రైనేజ్ పనులు

★ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

★ పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

★ అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇండ్లు

★ చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్





చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 05): చౌడాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పర్యటించారు.మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపనలు చేశారు.అనంతరం మరికల్ గ్రామంలోని రైతు వేదికలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చేతుల మీదగా లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... పేదలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి గత ప్రభుత్వం ఒక్కరికి కూడా ఇవ్వకుండా అన్యాయం చేసిందని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడకుండా రోడ్డు సౌకర్యం కల్పించడంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రోడ్లు నిర్మిస్తామని చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలను దశలవారీగా చేపడతామని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. తమ సర్కారు ఏర్పడిన 48 గంటల్లో మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి,నాగరాజ్ యాదవ్,దామోదర్ రెడ్డి,గోపాల్,శ్రీను నాయక్,వెంకటయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో ప్రశాంతంగా కొనసాగిన ఇంటర్ పరీక్షలు

★ టౌన్‌లో ఏడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు ★ కేంద్రాలను విజిట్ చేసిన డిఎస్‌పి బాల కృష్ణ రెడ్డి



తాండూరు మేజర్ న్యూస్ (మా ర్చి 5) వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో బుధవారం నాడు జరిగిన మొదటి రోజు ఇంటర్ మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగినాయి. తాండూరు టౌన్ లో మొత్తం ఏడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. జనరల్ కు సంబంధించి తాండూరు ప్రభుత్వజూనియర్ కళాశాల లో రెండు, అంబేద్కర్ లో ఒకేషనల్, బాస్యం, సింధు, సిద్దార్థ, తో పాటు హైదరాబాద్ రోడ్ మార్గంలో గల ఒక్క కళాశాల లో సెంటర్స్ ఏర్పాటు చేశారు. తొలి రోజు 1743మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 37మంది గైరాజర్ అయ్యారు. తాండూరు డి ఎస్ పి బాల కృష్ణ రెడ్డి, పర్యవేక్షణ లో తాండూరు టౌన్ సీఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో అన్నీ కేంద్రాలదగ్గర పోలీస్ బందో బస్తూ ఏర్పాటు చేశారు. పరీక్ష లు సజావుగా నడిచేందుకు కట్టు దిట్టమైన చర్యలు. తీసుకున్నట్టు డి ఎస్ పి బాల కృష్ణ రెడ్డి పేర్కొన్నారు. పరీక్ష లు పూర్తి అయ్యే వరకు ఇదే చర్యలు కొనసాగుతాయి అని ఆయన పేర్కొన్నారు.

# ఆదరణకు నోచుకోలేని పల్లె ప్రకృతి వనాలు





దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 05): పల్లె ప్రకృతి వనాలు వాడకలో లేకపోవడంతో మొక్కలు ఎండిపోతున్నాయి. మొక్కలకు నీరు అందించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన చెట్లు వాటికి నీటిని అందించకపోవడంతో పూర్తిగా ఎండిపోతున్నాయి. కోట్ల రూపాయలు వెచ్చించి మంచి ఉద్దేశంతో వాడుకలోకి తీసుకురావాలని చూస్తే కొందరు అధికారుల నిర్లక్ష్యం వలన ఆదరణ నోచుకోలేకపోతున్నాయి. దోమ మండల పరిధిలోని పాలేపల్లి గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న పల్లె ప్రకృతి వనానికి నీరు అందించకపోవడంతో మొక్కలు పూర్తిగా ఎండిపోతున్నాయి అని అక్కడికి సేద తీరడానికి వచ్చినస్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని స్థానికుల కోరుతున్నారు.

# వీధి నాటకాలపట్ల ప్రజలకు అవగాహన కలిగి ఉండాలి

★ వీధి నాటకాలు చరిత్రను గుర్తు చేస్తాయి ★ పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 05): వీధి నాటకాలు చరిత్రను గుర్తుచేస్తాయని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా, దోమ మండలపరిధిలో ని బ్రాహ్మణపల్లి పెద్ద తండాలో భక్త సిరియాల వీధీ నాటకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని నాటకంలో పాత్రధారులు, కళాకారులను సన్మానించారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో దోమ మండల్ యూత్ జనరల్ సెక్రెటరీ సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ నాయక్, బిమ్లానాయక్ ,రవి నాయక్, బల్ రాంనాయక్ , రాజు, సేవ్యనాయక్ , హర్యనాయక్ , మల్లయ్య పంతులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మర్పల్లి మండల కేంద్రంలో నవగ్రహ ప్రతిష్ఠపన.....




మర్పల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 05):మర్పల్లి మండల కేంద్రం లోని సాయిబాబా మందిరంలో గురువారం శ్రీరామ లింగేశ్వర, నంది, బాలసు బ్రమాణ్యం, నవగ్రహ ప్రతిష్ట జరుగుతుందని భక్తులు, అధికసంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ఆలయకమిటి సభ్యులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు విగ్రహా ప్రతిష్టాపన జరుగుతుందనీ తదనంతరం తీర్థ ప్రసాదాలు ఉంటాయనీ భక్తులు,అధికసంఖ్యలో హాజరై రావాలనీ తీర్థప్రసాదాలు తీసుకోవాలనీ ఆలయకమిటి సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు.

## మేడ్చల్ కలెక్టరేట్‌లో చలి వేంద్రం - ఉత్సాహంగా మహిళా దినోత్సవ వేడుకలు






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 05)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో చలి వేంద్రం ప్రారంభించడంతో పాటు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. టీజీవో ఆధ్వర్యంలో క్రీడలు, నృత్యాలు, సంగీత ప్రదర్శనలతో వేడుకలు ఉల్లాసంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి. విజేందర్ రెడ్డి, డీఆర్వో హరిప్రియ, డీఈఓ విజయ కుమారి, టీజీవో అధ్యక్షుడు జి. వినోద్ కుమార్, కార్యదర్శి డా. కురుమూర్తి పాల్గొన్నారు. జిల్లా ఉపాది కల్పన అధికారిణి యం. రాధిక, బీసీ డెవలప్మెంట్ అధికారి జాన్సి, యూత్ - స్పోర్ట్స్ విభాగం ప్రతినిధి గోపాల్ రావు, ఎల్డిఎం శివ ప్రసాద్, టీజీవో ఉపాధ్యక్షుడు రవీందర్, మహిళా ప్రతినిధులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్వో హరిప్రియ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు ధైర్యం, ఓర్పు కీలకమని, మహిళా కార్యదీక్ష తోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా ముగిసింది.

## అజారుద్దీన్‌ను కలిసిన డాక్టర్ సంపత్ కుమార్



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 05)ః తాండూరు కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత మరియు ప్రముఖ డాక్టర్ ఐన డాక్టర్ సంపత్ కుమార్ బుధవారం నాడు దేశ రాజధాని ఐన ఢిల్లీ లో ఇండియా క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్, మాజీ ఎంపి ఐన మహ్మమ్మద్ అజారుద్దీన్ ను కలిశారు డాక్టర్ సంపత్ కుమార్‌తో పాటు తాండూరు కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి ముజీబ్ ఖాన్ కూడా కలిశారు వారి వారి మధ్య వ్యాపారాలు, రాజకీయాలు చర్చకు వచ్చాయి.

## ఉస్మానియా ఆసుపత్రి సెమినార్ హాల్‌లో హాస్పిటల్ ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ కమిటీ సెంచరీ సమావేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వైద్య సేవలకోసం ఉస్మానియా ఆసుపత్రికి వచ్చే రోగులకు తమ వైద్య బృందంమెరుగైన వైద్య సేవలతోపాటు ఇన్‌స్ఫెక్షన్, నియంత్రణలో పూర్తి స్థాయిలో విజయం సాధించడం ఎంతో అభినందనీయమని ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ అన్నారు. బుధవారం ఉస్మానియా ఆసుపత్రి సెమినార్ హాల్‌లో ఏర్పాటు చేసిన హాస్పిటల్ ఇన్‌స్ఫెక్షన్ కంట్రోల్ కమిటీ 100వ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. రాకేష్ సహాయ్ మాట్లాడుతూ ఉస్మానియా ఆసుపత్రిలోని పలు విభాగాల్లో రోగులకు ఏలాంటి ఇన్‌ఫెక్షన్ రాకుండ,వ్యాప్తి చెందకుండా,నియంత్రించడం,తగిన నివారణ చర్యలను తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. హై క్వాలిటీతో కూడిన పేషంట్ కేర్ వార్డులు,ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతకు మొదటగా ప్రాధాన్యతను కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. తమ ఆసుపత్రి వైద్య సిబ్బందికి నిరంతరం ప్రత్యేకంగా సదస్సులు నిర్వహించి,ఇన్‌ఫెక్షన్‌ల నివారణ కోసం తీసుకోవల్సిన చర్యలపైకూడ తగిన అవగాహనను కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసుపత్రికి చెందిని అన్ని విభాగాల వైద్య ,సిబ్బంది ఎంతో సమిష్టిగా చేసిన కృషి ఫలితంవల్లనే ఆసుపత్రిలో ఇన్‌ఫెక్షన్‌ల నివారణ,నియంత్రణలో వంద శాతం తగిన సత్ఫలితాలను సాధించి,ఉస్మానియా ఆసుపత్రికే ఎంతో పేరును తీసుకువచ్చారన్నారు. ఈ సందర్భంగా ఇన్‌ఫ్రెక్షన్‌ల నివారణ,నియంత్రణలో వైద్య సిబ్బందికి అవగాహన కల్పిస్తూ విజయవంతంగా 100 వ సమావేశంను పూర్తి చేసుకున్న సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్‌ఆసుపత్రి సివిల్ సర్జన్ ఆర్.ఎం.ఓ.డా. మేకల జయకృష్ణ, ఆర్.ఎం.ఓ.లు డా. సిద్దిఖీ,డా. కవితలతోకల్సి ప్రత్యేకంగా కేక్‌ను కట్‌చేసి,వైద్య సిబ్బందికి తినిపించారు. ఈ సందర్భంగా ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ చైర్ పర్సన్‌గా మల్టీ డిసిప్లీనరీ కమిటీని నియమించారు. ఈ నూతన కమిటీలో కన్వీనర్‌గా ఆసుపత్రి సివిల్ సర్జన్ ఆర్.ఎం.ఓ.డా. మేకల జయకృష్ణ,కార్యదర్శిగా డా. శంకర్,వేంకటేశ్వరన్,ఆర్.ఎం.ఓ.డా. సిద్దిఖీ,డా. పద్మజ,మైక్రో బయోలాజీ ప్రొ.డా. గీత, సౌమ్యశ్రీ, హేమలత,సునీత,డా. శ్రీనివాస్,డా. శివకుమార్, ఆర్.ఎం.ఓ. డా.కవిత,తదితరులు ప్రతినిధులుగా, చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, నర్సులు, అడ్మినిస్ట్రేటివ్ వింగ్‌లోని ఉద్యోగులు కమిటీలో సభ్యులుగా ఉంటారని డా. రాకేష్ సహాయ్ తెలిపారు.

## ప్రశాంతంగా మొదటి రోజు ఇంటర్ పరీక్షలు



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 05)ః ఇంటర్మీడియట్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిసింది. మోమిన్పేట్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పటిష్టమైన పోలీస్ బందబస్తు మధ్య ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగాయి. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు మొత్తం విద్యార్థులు 167 మంది ఉండగా అందులో 160 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని మిగితా ఏడు మంది విద్యార్థులు గైరాజరయ్యారని సూపర్డెంట్ నరసింహ తెలిపారు.

## కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేయాలి

### మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి



ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 05)ః పార్టీ కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేయాలనిమండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి అన్నారు.బుధవారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలో ని పిసిఎం తండా ఎంపీటీసీ పరిధిలోని గురుదొట్ల,అంపల్లి,పిసిమ్ తండ, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు అందరూ పార్టీ కోసం సమన్వయంతో పనిచేసి పార్టీని ముందుకు నడపాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినవారు గ్యారెంటీలను అమలైతున్న తీరును క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ,పార్టీలో కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేయాలని,పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని,అధికార పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నిలదీస్తూ, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గారెంటీలను అమలు చేయాలని ఒత్తిడి చేస్తూ, రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులను ఎంపీటీసీలను, గెలిపించుకునే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవేందర్ నాయక్,మాజీ ఎంపీటీసీ గోరెమ్మ మూడు గ్రామాల పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఆదరణతో టీడబ్ల్యూజేఎఫ్ నెంబర్ వన్ యూనియన్‌గా బలపడింది

### మామిడి సోమయ్య




నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా ఏర్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జర్నలిస్టుల ఆదరణతో నేడు నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. బుధవారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజుల రామారం సర్కిల్ పరిధి నల్లగుట్ట నరసింహస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృాఎత్తి నైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్ధవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల, పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సివుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డమీది అశోక్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్.కె సలీమా, తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గుమ్మడి హరి ప్రసాద్, రోజారాణి, నియోజకవర్గం కార్యదర్శి శంకర్, గోవిందరావు, దప్పు రామస్వామి, శివపార్వతి, దామెర జగదీష్ గుప్తా, దుర్గారావు, వీరేష్ ముదిరాజ్, సంజీవ్ కుమార్, శివకుమార్, సత్యనారాయణ, మంజుల రెడ్డి, వెంకట్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

జీడిమెట్ల మేజర్ న్యూస్ : అగ్నిమాపక భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్లో, కృాఎష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఫైర్ సేఫ్టీ అవేర్నెస్ గురించి విద్యార్థులకు జీడిమెట్ల స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి అగ్నిమాపక సిబ్బంది వివరించారు. ప్రస్తుతం నిర్మిస్తున్న భవనాల్లో ఫైర్ సేఫ్టీని తప్పనిసరి చేశారు. బిల్డర్లు కూడా నిబంధనలు పాటించాలి. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలో కూడా వివరించారు.